మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :217 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 04-01-2025 పేజీలు :4 వెల : 2రూ


## ట్రిపుల్ ఆర్ సౌత్ పార్ట్‌పై

# సీఎం కీలక నిర్ణయం తీసుకునే ఛాన్స్..!



**నమస్తే హైదరాబాద్ :** రీజనల్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్) ప్రాజెక్టు గురించి సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం(జనవరి 3) సమీక్ష నిర్వహించనున్నారు. ముఖ్యంగా నార్త్ పార్ట్ పై కేంద్రం ఇటీవల టెండర్లు పిలిచింది. ఈ భాగంలో 95 శాతం భూసేకరణ పూర్తయినట్లు సమాచారం. త్వరగా టెండర్లు ఖరారు చేసి, పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది కేంద్ర ప్రభుత్వం. అయితే నిధుల సమీకరణపై సర్కార్ కసరత్తు మొదలు పెట్టింది.సౌత్ పార్ట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా నిర్మించాలని నిర్ణయం తీసుకోగా, డీపీఆర్ తయారీకి టెండర్లను ఆహ్వానించింది. అయితే, టెండర్ దాఖలు చేయడానికి ఏ ఒక్క కంపెనీ ముందుకు రాకపోవడంతో మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చింది. సౌత్ పార్ట్ నిర్మాణానికి దాదాపు రూ.18,000 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ నిధుల కోసం జైకా, వరల్డ్ బ్యాంక్ వంటి సంస్థల నుండి రుణాలను పొందే యోచనలో ఉంది సర్కార్. కానీ ప్రాజెక్టు వ్యయం అధికంగా ఉండే అవకాశం, ప్రస్తుత పరిస్థితుల్లో అంత పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోవడంపై ప్రభుత్వం పునరాలోచనలో పడింది.

ఇదే సమయంలో, సౌత్ పార్ట్ నిర్మాణ బాధ్యతను కేంద్రమే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. భూసేకరణ, అటవీ అనుమతులు, అలైన్‌మెంట్‌లో సమీప ప్రాంతాల ప్రాముఖ్యత వంటి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షలో చర్చించనున్నారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో నేషనల్ హైవే పనుల పురోగతి, భూసేకరణ సమస్యల గురించి సంబంధిత అధికారులతో సీఎం సమాచారం తీసుకోనున్నారు. సమీక్షకు ముందు గురువారం(జనవరి 2) ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, సెక్రటరీ దాసరి హరిచందన, ఎన్‌హెచ్‌ఏఐ ప్రాంతీయ అధికారి శివశంకర్ తో సీఎస్ శాంతి కుమారి సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రిపుల్ ఆర్‌పై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నారు.

ఇదిలావుంటే, రీజనల్ రింగ్ రోడ్%ొా% ఉత్తరభాగంలో నిర్మించే 4 లేన్ల రహదారికి 11 జాతీయ, రాష్ట్ర రహదారులు అనుసంధానం కానున్నాయి. గ్రీన్‌ఫీల్డ్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వేగా వ్యవహరించే ఈ రహదారికి అనుసంధానంగా ఉండే మార్గాల ద్వారా.. మన మహానగరంతో పాటు నగర శివార్లలోకి కూడా రాకుండానే నేరుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణం చేయవచ్చు. వివిధ జిల్లా కేంద్రాలకు కూడా నేరుగా వెళ్లొచ్చు. అంతర్రాష్ట్ర వాహనాలకు ఎంతో దూరాభారం తగ్గనుంది. ఫలితంగా హైదరాబాద్ ప్రాంత పరిధిలో వీటి తాకిడి తగ్గే అవకాశాలున్నాయి. కనెక్టివిటీ పెరగడంతో ఎకనామిక్ కారిడార్‌గా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందనుంది. ఈ రహదారితో అనుసంధానమయ్యే జిల్లాల్లోనూ వ్యాపార రంగం మరింత వృద్ధి చెందనుంది. ఇంటర్‌ఛేంజ్‌ల దగ్గర వివిధ ఆకృతుల్లో రోడ్లను నిర్మించనుండడంతో ఈ ప్రాంత రూపురేఖలు కూడా పూర్తిగా మారిపోనున్నాయి.

# మరో వైరస్ కలకలం.




**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ, జనవరి 03: చైనాలో మరో వైరస్ కలకలం సృష్టిస్తోంది. ఆ వైరస్ పేరు హ్యూమన్ మెటానిమోవైరస్ (హెచ్‌ఎంపీవీ). చైనాలో ఈ వైరస్ శరవేగంగా విస్తరిస్తోంది. దీంతో చైనా ఆసుపత్రులు..ఈ వైరస్ బాధితులతో కిటకిటలాడుతోన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ వైరస్ వ్యాప్తిపై దృష్టి కేంద్రీకరించాలంటూ నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (%చీజణజ%)ను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం ఆదేశించింది. శ్వాస కోశ లక్షణాలు, ఇతర ఫ్లూ కేసులను నిశితంగా పరిశీలించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. మరోవైపు ఈ వైరస్ శరవేగంగా వ్యాపిస్తోన్న నేపథ్యంలో అంతర్జాతీయ ఏజెన్సీలతో భారత ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది.ఫ్లూ, ఇతర శ్వాస కోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగా ఉంటాయని వైద్యులు వెల్లడిస్తున్నారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా ఉండడంతోపాటు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉ ంటుందని వివరిస్తున్నారు. అయితే వైరస్ తీవ్రత అధికంగా ఉంటే.. బ్రాంకైటిస్, నిమోనియాకు దారి తీయవచ్చని చెబుతున్నారు. ఇక ఈ వైరస్ సోకితే.. వ్యాధి లక్షణాలు బయటపడడానికి మూడు నుంచి ఆరో రోజుల వ్యవధి పడుతుందని అంటున్నారు. కానీ ఈ వైరస్.. చిన్నారులు, వృద్ధులు, రోగ నిరోధక శక్తి లేని వారికి సోకే అవకాశమున్నట్లు పలు వైద్య సంస్థలు ఇప్పటికే స్పష్టం చేశాయి.

## ఊరికే అయిపోరు

# మెగాస్టార్!





**నమస్తే హైదరాబాద్ :** పారా ఒలింపిక్స్ విజేత జీవాంజి దీప్తిని మెగాస్టార్ చిరంజీవి అభినందించారు. ఇటీవల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో దీప్తికి నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. పారాలింపిక్స్‌లో 400 మీటర్ల పరుగు టీ-20 విభాగంలో కాంస్య పతకం సాధించిన జీవాంజీ దీప్తి ప్రతిభకు తగిన గుర్తింపు లభించిందని కొనియాడారు. ఈ సందర్భంగా తెలంగాణ అమ్మాయికి శాలువా కప్పి సన్మానించారు. ఆ తర్వాత రూ. 3 లక్షల చెక్ కూడా అందజేసి ఆటలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. కాగా పిలిచిన వెంటనే ఈ సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన మెగాస్టార్ చిరంజీవికి ఇండియన్ నేషనల్ బాడ్మింటన్ టీమ్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.ఇటీవల మన తెలుగు రాష్ట్రాల నుంచి పారా అథ్లెట్ ఒలింపిక్స్‌లో మెడల్ సాధించిన అమ్మాయి దీప్తి జీవాంజి. వరంగల్‌లోని ఓ చిన్న గ్రామంలో పుట్టి పెరిగిన ఆమె దేశానికెంతో పేరుని తెచ్చారు. ఒలింపిక్స్‌లో మెడల్ సాధించిన సందర్భంగా మీకేం కావాలని నేను ఆమెను

2లో

# కవితకు మంత్రి పొన్నం స్ట్రాంగ్ కౌంటర్

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జనవరి 3: బీసీ డిక్లరేషన్‌కు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల కోసం మాట్లాడుతున్నందుకు సోదరి కవితకి అభినందనలు అని అన్నారు. నాయకత్వం మధ్య గ్యాప్ ఉందనే కవిత మీటింగ్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. కవిత గతంలో బతుకమ్మ, తర్వాత జాగృతి ఇప్పుడు బీసీ నినాదం అందుకున్నారన్నారు. కొందరికి అధికారం మత్తు దిగి మస్తు గుర్తుకొస్తాయంటూ సెటైర్ విసిరారు. బీఆర్ఎస్ తమ పార్టీ పదవుల్లో బీసీలకు అవకాశమివ్వాలన్నారు. పార్టీ ఓనర్లలో తాను ఒకడిని



అని ఈటెల రాజేందర్ అన్నందుకు మెడలు పట్టి బయటకి పంపారని విమర్శించారు. కవిత చేసే పనికి కొంత సంతోషం, కొంత బాధ కలుగుతోందన్నారు. పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్లు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.

# అల్లు అర్జున్‌కు బెయిల్..

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జనవరి 03: సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన కేసులో హీరో అల్లు అర్జున్‌కు భారీ ఊరట లభించింది. ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరైంది. నాంపల్లి కోర్టు శుక్రవారం నాడు ఈ మేరకు తీర్పునిచ్చింది. అల్లు అర్జున్ న్యాయవాది వాదనలను ఏకీభవించిన న్యాయస్థానం.. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్‌పై %దీచీూ% యాక్ట్ 105 వర్తించదని ఆయన తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో అల్లు అర్జున్ ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ కారణం కాదని వాదించారు. సంఘటన జరిగిన ప్రాంతానికి, అల్లు అర్జున్

2లో

# రంగంలోకి మంత్రి సీతక్క..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమస్యలపై మంత్రి సీతక్క చర్చించారు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల ప్రతినిధులతో మంత్రి సీతక్క సచివాలయంలోని తన పేషీలో ఇవాళ(శుక్రవారం) భేటీ అయ్యారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల (%జ=%)తో మంత్రి సీతక్క చర్చలు సఫలం అయ్యాయి. మంత్రి సీతక్క విజ్ఞప్తి మేరకు సమ్మె విరమిస్తున్నట్లు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు. రేపటి నుంచి విధుల్లో చేరుతున్నట్లుగా కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ, మినిమం టైం స్కేల్ మినహా అన్ని డిమాండ్లకు సానుకూలంగా ప్రభుత్వం స్పందించింది. ప్రతినెలా ఐదో తేదీ లోపు జీతాలు, మహిళా టీచర్లకు 108 రోజుల ప్రసూతి సెలవులు,

2లో

## స్పోర్ట్స్ ప్రోత్సాహానికి

# ప్రత్యేక ప్రణాళిక,..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: తమ ప్రభుత్వం స్పోర్ట్స్ ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబును భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు ఇవాళ(శుక్రవారం) కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బ్యాడ్మింటన్‌ను ప్రోత్సహించాలని పుల్లెల గోపీచంద్ అకాడమీ ఏర్పాటు చేశారని చెప్పారు. అనేకమంది క్రీడాకారులను తయారు చేసిన ఘనత గోపీచంద్ అకాడమీది అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించారని చెప్పారు. గ్రామీణ ప్రతిభను వెలికి తీయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేస్తున్నామని చెప్పారు. బ్యాడ్మింటన్ ప్రోత్సాహానికి కూడా తాము ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 3వ తేదీనుంచి 10వ తేదీవరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ జరుగుతుందని వివరించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఈ టోర్నమెంట్ జరుగుగుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# ఊరికే అయిపోరు మెగాస్టార్!

అడిగినప్పుడు, చిరంజీవిగారిని కలవాలనుందని చెప్పారు. ఇటీవల నేను చిరంజీవిగారిని ఓ సందర్భంలో కలిసినప్పుడు దీప్తి జవాంజి గురించి చెప్పాను. ఆయన చాలా గొప్ప మనసుతో స్పందించారు. చాలా పెద్ద అచీవ్‌మెంట్ చేసినప్పుడు, ఆమె రావటం కాదు, నేను అకాడమీకి వస్తానని అన్నారు. అన్నట్లుగానే చిరంజీవిగారు మా అకాడమీకి వచ్చి, అక్కడున్న పిల్లలందరినీ కలిశారు. రెండు గంటల పాటు అక్కడే గడిపారు. అలాగే ప్రతీ ఒక్క ప్లేయర్‌ని ఇన్‌స్పైర్ చేసే విధంగా మాట్లాడారు. ఇదే సందర్భంలో ఆయన మూడు లక్షల రూపాయల చెక్‌ను దీప్తికి అందించటం అనేది మాకెంతో సంతోషాన్నిచ్చింది. ఇది మా స్పోర్ట్స్ పర్సన్స్‌కి చిరంజీవి ఇచ్చిన గొప్ప గౌరవంగా నేను భావిస్తాను. ఈ ఇన్‌స్పిరేషన్‌తో చాలా మంది మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని నేను భావిస్తున్నాను' అని తన ప్రకటనలో తెలియజేశాడు గోపీచంద్.

# రంగంలోకి మంత్రి సీతక్క..

డెత్ బెనిఫిట్స్ మంజూరు చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఉద్యోగ ప్రతీకరణ మినిమం టైం స్కేల్ డిమాండ్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి మరోసారి సమావేశం అవుదామని మంత్రి సీతక్క చెప్పారు. మంత్రి సీతక్కతో సమ్మె విరమిస్తున్నట్లు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు.

# అల్లు అర్జున్‌కు బెయిల్..

వచ్చిన ప్రాంతానికి 30 మీటర్ల దూరం ఉందని కోర్టుకు వివరించారు న్యాయవాది. అయితే, అల్లు అర్జున్ రావడం వలనే తోపులాట జరిగి, తొక్కిసలాట జరిగిందని పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. అల్లు అర్జున్ రాకపోతే ఈ సంఘటన జరిగి ఉండేది కాదున్నారు పీపీ. అల్లు అర్జున్ పలుకుబడి ఉన్న వ్యక్తి అని.. అతనికి బెయిల్ మంజూరు చేస్తే కేసు విచారణపై ప్రభావం చూపే అవకాశం ఉందని పీపీ వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు ధర్మాసనం.. అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. రూ. 50 వేలు, రెండు పూచికత్తులపై ఈ బెయిల్ మంజూరు చేసింది. కాగా, ప్రస్తుత అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సుభాష్ నాయక్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్ర సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి గారిని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ రెండవ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సుభాష్ నాయక్ తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఐక్యత ద్వారానే యాదవుల అభివృద్ధి.. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ఐక్యత ద్వారానే యాదవుల అభివృద్ధి జరుగుతుందని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన "అల్ ఇండియా యాదవ మహాసభ" స్టేట్ ఎగ్జిక్యూటివ్ సమావేశానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ..యాదవులంతా ఐకమత్యంగా ఉండాలని రాజకీయంగా ఆర్థికపరంగా ముందంజలో ఉండాలని తెలియపరిచారు. పాండవుల పక్షాన ధర్మం, న్యాయం ఉండటం వల్లనే శ్రీకృష్ణుడు పాండవుల పక్షాన నిలబడ్డారని, యాదవులు కూడ శ్రీకృష్ణుని మార్గంలో పయనించి దేశం, సమాజం కోసం ధర్మం పక్షాన నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ ప్రెసిడెంట్ బద్దుల బాబురావు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, బొంతు శ్రీదేవి యాదవ్, ఐలేష్ యాదవ్, రాష్ట్ర యువజన కార్యదర్శి పోచబోయిన వినోద్ యాదవ్, అఖిల భారత యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## కేవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



సిఐటియు మండల కార్యదర్శి కృష్ణ, రేణుక, లక్ష్మమ్మ ,నిర్మల, పాత్రికేయులు సదా నరేష్ శ్రీను ,రాజేష్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం శేరిలింగంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చందానగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ మండల కార్యదర్శి ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆదర్శ విప్లవ స్త్రీ మూర్తి అని అన్నారు. సావిత్రిబాయి పూలే ,మహాత్మజ్యోతి రావు పూలే ఇద్దరు కూడా తరాలకు కాకుండా భవిష్యత్తు తరాల కూడా ఎప్పటికీ వారు స్ఫూర్తి ప్రదాతలే అని వారు కొనియాడారు. బ్రాహ్మణులను వ్యక్తులుగా వ్యతిరేకించలేదని గ్రహించాలని అన్నారు .కులాలకు అతీతంగా ప్రతి ఒక్క మనిషిని వారి ప్రేమించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సి. శోభన్.

## సావిత్రిబాయి ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : సావిత్రిబాయి ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ సురభి కాలనీ ఎంపిపిఎస్ పాఠశాలలో సామాజిక ఉద్యమకారిణి సావిత్రిభాయి పూలె జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపిఎస్ పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు కార్పొరేటర్ శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలె ఆశయాల సాధనకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్పొరేటర్ పేర్కొన్నారు. భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యత కల్పించారని, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని అర్పించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబాయి పూలె ఎంతో శ్రమించారని ఆమె త్యాగానికి, కృషికి గుర్తింపుగా రాష్ట్రవ్యాప్తంగా సీఎం ఆదేశాల మేరకు మహిళా టీచర్లు సావిత్రిబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఏటా జరుపుకోవాలని కార్పొరేటర్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి కాలనీ మదర్ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి, కేంద్ర సాహిత్య పురస్కార అవార్డు గ్రహీత ప్రొఫెసర్ పసునూరి రవీందర్, ఎంపిపిఎస్ పాఠశాల హెచ్‌ఎం పాండురంగ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, ఎంపిపిఎస్ మాజీ ఎస్ఎంసీ ఛైర్మెన్ బస్వరాజ్, దేవదాస్, సురభి కాలనీ ప్రెసిడెంట్లు చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆశ్రఫ్, మౌనిక, వనిత, మాధవి, విజయ, మహేశ్వరి, మల్లికాంబ, పూజిత, వేణు, గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, షఫీ, ఎం కొండల్ రెడ్డి, కుమార్, ప్రవీణ్, రమణ రెడ్డి, నరసింహ, తుకారామ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి - ఎస్ఐ ఎం. ఐలయ్య





నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 03) డ్రగ్స్,సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని నాగారం ఎస్ఐ ఎం.ఐలయ్య అన్నారు.ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని పసునూర్ మోడల్ స్కూల్ లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఏ టీ ఎమ్ కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని, వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని తెలిపారు .మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి,మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి. చంద్రబాబు, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, ఎల్లయ్య , రాము హోంగార్డ్, వీరు నాయక్,కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ,చారి, గురులింగం, నాగార్జున, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగారంలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 03) నాగారం మండల కేంద్రంలోని మండల విద్యావనల కేంద్రంలో మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాహసిల్దార్ బ్రహ్మయ్య హాజరై మాట్లాడుతూ భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకొనుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి జఒ విడుదల చేయడం జరిగిందని, అది హర్షించదగిన విషయం అని చెప్తూ సావిత్రిబాయి పూలే యొక్క సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఓ కే మారయ్య లు మండలంలోని ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

సన్మానం పొందుకున్న వారిలో ఆర్ . జానకి జిహెచ్ఎం జెడ్ పి హెచ్ ఎస్ డి కొత్తపల్లి, బి . కృష్ణవేణి జడ్.పి.హెచ్.ఎస్ ఈటూర్, ఎమ్ . ఆనంద ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ పి ఎస్ పాటిమీద గూడెం, కె . సుకన్య హెచ్ఎం ఎంపీపీ ఎస్ ఫణిగిరి,

డి . అనిత ఎస్ జి టి ఎమ్ పి పి ఎస్ పాటిమీదిగూడెం మహిళా ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకి అందిన అమూల్యమైన పురస్కారం అందుకున్న ఎన్నారై శ్రీధర్ నీల




వరంగల్ జనవరి 3 (నమస్తే హైదరాబాద్ ): ఇష్టం లండన్ ఇస్ట్ హామ్‌లో నూతన సంవత్సర వేడుక సందర్భంగా, 1500 మంది భారీ జనసమూహం మధ్య శ్రీధర్ నీల సామాజిక కార్యకర్త అవార్డు ప్రదానం చేయబడింది.

సామాజిక సేవలో ఆయన చేసిన అసాధారణ సేవలు మరియు సమాజానికి అందించిన విలువైన సహకారానికి గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందించారు.

మన సమాజానికి మరింత ఆత్మస్థైర్యం, సంఘీభావం మరియు సేవా స్ఫూర్తిని చాటిచెప్పిన శ్రీధర్ నీల విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు అనంతరం అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు


# ఆరోగ్యం పోషక విలువలు ఉండే బాలామృతం పంపిణీ చేసిన అంగన్వాడి టీచర్ మంగమ్మ

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) బాలామృతం తినిపిస్తే చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దేవరుప్పుల మండలంలోని సిత్య తండాలో మూడేళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా బాలమృతం తినిపించాలని తల్లులకు అవగాహన కల్పించిన అంగన్ వాడి టీచర్ భూక్య మంగమ్మ. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన బాలామృతం పథకాన్ని 9 రకాల పోషక పదార్థాలతో రూపొందించారు. క్యాల్షియం ఐరన్, విటమిన్ – ఏ. బి1. బీ2, సి, పోలిక్ యాసిడ్, నియాసిన్ ఖనిజ లవణాలు ఉన్నాయి. వేయించిన శెనగపప్పు, గోధుమపిండి, రిపై%శీ%డ్ ఆయిల్, పంచదార, స్కీమ్ డ్ మిల్క్ పౌడర్ తో కలిపి రుచికరంగా తయారు చేశారు. ఏడు నెలల నుంచి ఏడాది వరకు పాలలో కలిపి తాపించాలి. ఏడాది నుంచి మూడేళ్ల వరకు పాలు లేదా వేడి నీళ్లలో



ముద్దగా చేసి తినిపించాలని అంగన్వాడి టీచర్ మంగమ్మ తెలిపారు.

# జిల్లా స్థాయి క్రీడల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేని ఆహ్వానించిన - క్రాంతి యువజన సంఘం అధ్యక్షులు విక్రమ్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 03) మండల కేంద్రంలోని క్రాంతి యువజన సంఘం 25వ వార్షికోత్సవం సందర్భంగా రేపు అనగా ఈనెల 4వ తారీఖు శనివారం నుండి నిర్వహించే ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలను ప్రారంభించేందుకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ని శుక్రవారం కలిసి ఆహ్వానించినట్లు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విక్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్,చంద్రశేఖర్,గిరి,శివ తదితరులు పాల్గొన్నారు.

# బూడిద రాందయల్ మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు, దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బూడిద రాం దయాల్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్. కడవెండి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్, మృతి చెందిన బూడిద రాం దయల్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలోని, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ రఫీల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కాశ బోయిన నాగేష్, రత్నాకర్ రెడ్డి. సుడిగేలా హనుమంతు . బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

# ఘనంగా సావిత్రిబాయి వేడుకలు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ లో సావిత్రిబాయి పూలే 194 వ జన్మదిన వేడుకలు నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న, ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ సావిత్రిబాయి పూలే అని అన్నారు కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు, ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయ బృందం తదితరులు,పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో దుస్తులు పంపిణీ చేసిన అంగన్వాడి టీచర్ భుక్యా సాలమ్మ

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని మొండి చింత తండ అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు రెండు రకాల దుస్తులను టీచర్ భూక్య సాలమ్మ శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి చిన్నారులకు నాలుగు వేర్వేరు రంగుల్లో దుస్తులను రూపొందించి. ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడిని గుర్తించి చిన్నారులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు



# టీచర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



పోచారం జనవరి 3 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘటికేసర్ మండల, పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి, చౌదరిగుడా టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, రాళ్ళబండి కిరణ్ కుమార్, మాట్లాడుతూ సావిత్రిబాయి తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, గొప్ప మానవతా వాది అని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు టి.సత్యనారాయణ, యం.యాదయ్య, సి హెచ్. శ్రవన్ కుమార్ , ఇ. నాగమల్లు , సిహెచ్.లక్ష్మి, డి.రవి, పి. శివనారాయణ, టి. క్రిష్ణ, నాగరాజు, సత్యం, యాదగిరి, రాణి, కృష్ణవేణి, గోపాల్ , రేఖానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల పారిశ్రామిక వాడలో మరో అగ్ని ప్రమాదం.

మేడ్చల్, జనవరి 03: హైదరాబాద్ జీడిమెట్ల పారిశ్రామికవాడలో దూలపల్లిలోని రిషిక కెమికల్స్ గోడౌన్‌లో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో భారీగా మంటలు ఎగిసి పడుతోన్నాయి. దాంతో గోడౌన్ సిబ్బందితోపాటు స్థానికులు.. పోలీసులకి, అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో మూడు అగ్నిమాపక వాహనాలు ఘటన స్థలానికి చేరుకోని మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎగిసిపడుతోన్న మంటలతో.. సమీప ప్రాంతాలకు భారీగా పొగ వ్యాపించింది. ఆ క్రమంలో స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతోన్నారు.

# సినిమా



## ఆ ఒక్క కారణంతో రెమ్యునరేషన్ తగ్గించుకున్న రామ్ చరణ్..



ప్రస్తుతం దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకుంటున్న నటుల్లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా ఒకరు. ముఖ్యంగా 'ఆర్ఆర్ఆర్' సినిమా ఘనవిజయం సాధించడంతో రామ్ చరణ్ రేంజ్ మారిపోయింది. 'ఆర్ఆర్ఆర్' సినిమా తర్వాత నటించిన 'ఆచార్య' అతను నిర్మించిన సినిమానే కావడంతో పారితోషికం తీసుకోలేదు. అయితే 'గేమ్ ఛేంజర్' సినిమాకు రామ్ చరణ్ భారీ రెమ్యూనరేషన్ తీసుకుంటున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు బయటకు వచ్చిన వార్తల ప్రకారం ఈ సినిమా కోసం తన పారితోషికాన్ని బాగా తగ్గించుకున్నాడు. ఇందుకు ఒక కారణం ఉందట. 'గేమ్ ఛేంజర్' సినిమాకు రామ్ చరణ్ 100 కోట్ల పారితోషికం తీసుకుంటున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఆమేరకు ఒప్పందం కూడా జరిగిందట. కానీ రామ్ చరణ్ ఇప్పుడు కేవలం 65 కోట్ల రూపాయలు మాత్రమే అందుకున్నాడని తెలుస్తోంది.గ్లోబల్ స్టార్ గా ఎదిగిన రామ్ చరణ్ తన పారితోషికాన్ని తగ్గించుకోవడానికి ఒక ప్రత్యేక కారణం ఉంది. 'గేమ్ ఛేంజర్' సినిమా బడ్జెట్ ముందుగా రూ. 300 కోట్లు అనుకున్నారట. అయితే సినిమా షూటింగ్ ఆలస్యం కావడంతో ఆ బడ్జెట్ కాస్తా పెరిగి రూ. 500 కోట్ల దాకా అయ్యిందట. ఈ క్రమంలోనే నిర్మాతల శ్రేయస్సు గురించ ఆలోచించిన రామ్ చరణ్ తన పారితోషికాన్ని తగ్గించుకున్నాడట. కేవలం 65 కోట్ల రూపాయలే తీసుకున్నాడట. ఇక రామ్ చరణ్ తో పాటు దర్శకుడు శంకర్ కూడా తన రెమ్యునరేషన్ తగ్గించుకున్నాడట. మొదట రూ. 50 కోట్ల ఒప్పందం జరిగితే ఇప్పుడు కేవలం రూ. 35 కోట్లే తీసుకున్నాడట. గేమ్ ఛేంజర్' సినిమా జనవరి 10న విడుదల కానుండగా. నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మించారు. కియారా అద్వానీ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య విలన్‌గా నటిస్తున్నాడు. అంజలి, శ్రీకాంత్, సముద్రఖని సునీల్ తదితరలు ప్రధాన పాత్రల పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ శనివారం (జనవరి 04) రాజమండ్రిలో గ్రాండ్‌గా జరగనుంది.

## వీళ్లు బాదంపప్పును పొరపాటున కూడా తినకూడదు..



మైగ్రేన్ తో బాధపడేవారు బాదం తినకూడదని ఆరోగ్యాన్ని ప్రజలు చెబుతున్నారు. ఎందుకంటే ఇందులో విటమిన్ ఈ అధికంగా ఉంటుంది. మై గ్రాండ్ లేదా తలనొప్పి ఉన్నప్పుడు బాదం తింటే ఈ సమస్య మరింత పెరుగుతుంది. మైకం వికారం వాంతులు లాంటివి వస్తాయనేది నిపుణులు చెబుతున్నారు. హైబీపీ ఉన్నవారు కూడా బాదం ఎక్కువగా తినవద్దు. ఇందులో మెగ్నీషియం కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి అది రక్తపోటును మరింత పెంచుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఒకవేళ తినాలనుకుంటే వైద్యుల సలహాతో పరిమితంగా తినొచ్చు.

కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు కూడా బాదంపప్పులు తినడం మంచిది కాదు. వీటిలో ఆక్సలేట్ సమ్మేళనం ఎక్కువగా ఉంటుంది. ఇది మూత్రపిండాల్లోకి చేరితే కాలుష్యం పేరుకుపోయి రాళ్లుగా ఏర్పడతాయి. అలానే కిడ్నీ స్టోన్స్ ఉన్నప్పుడు వీటిని తింటే అప్పటికే రాళ్లు ఉంటే వాటి పరిమాణం పెరిగే అవకాశం లేకపోలేదు. ఈరోజుల్లో చాలామంది అజీర్తి కడుపునొప్పి ఉబ్బరం గ్యాస్ వంటి సమస్యలతో బాధపడుతున్నారు ఇలాంటి వాళ్లు బాగా ఎక్కువగా తినకూడదు. బాదంపప్పులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా ఇవి వేడి స్వభావాన్ని కలిగి ఉంటాయి. వీటిని తినడం వల్ల కడుపులో గందరగోళం ఏర్పడే అవకాశం ఉంది. కడుపునొప్పి గ్యాస్ సమస్యలు మరింత తీవ్రమయ్యే ఛాన్స్ ఉంది.

అధిక బరువు లేదా ఉబకాయ సమస్యతో బాధపడేవారు సైతం బాదాం పప్పుల జోలికి పోకూడదు. బాదం పప్పులో కేలరీలు సంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉంటాయి ఇవి త్వరగా బర్న్ కావు దీంతో వీటిని ఎక్కువగా తినడం వల్ల బరువు మరింత పెరిగే ప్రమాదం ఉంది అందుకే వీటిని ఎక్కువగా తినకూడదు అని నిపుణుల సలహా.

## భారతదేశంలో ఆడి సూపర్ రికార్డు..




ఆడి ఇండియా 2024 మొదటి ఆరు నెలల్లో సరఫరా సంబంధిత సవాళ్లను ఎదుర్కొందని ఆడి ఇండియా ప్రతినిధులు చెబుతున్నారు. అయినప్పటికీ ఆడి ప్రొడెక్ట్స్‌కు ఉన్న డిమాండ్ దృష్ట్యా సంవత్సరంలోని ద్వితియార్థంలో మెరుగైన సరఫరాతో కీలక మైలు రాయిని చేరుకున్నామని పేర్కొంటున్నారు. ముఖ్యంగా 2024 మూడో త్రైమాసికంతో పోలిస్తే ఆడి కార్ల వాల్యూమ్‌లు నాలుగో త్రైమాసికంలో 36 శాతం మెరుగుపడిందని వివరిస్తున్నారు. ముఖ్యంగా 2024వ సంవత్సరంలో 5816 కార్ల అమ్మకాలు చేసినట్లు స్పష్టం చేశారు. అలాగే 2025 సంవత్సరంలో అమ్మకాలతో భారతదేశంలో 100,000 కార్లు విక్రయించేలా పలు కీలక చర్యలను తీసుకుంటున్నట్లు పేర్కొంటున్నారు. ఆడికి సంబంధించి ప్రీ-ఓన్డ్ కార్ల విభాగాన్ని ఆడి ఆమోదించడంతో మునుపటి సంవత్సరంతో పోలిస్తే కార్ల అమ్మకాలు 2024లో 32 శాతం వృద్ధిని సాధించారు. ఆడి బ్రాండ్ తన అతిపెద్ద లగ్జరీ యూజ్డ్ కార్ షోరూమ్‌ను ఈశాన్య ప్రాంతంలో గౌహతిలో, మంగళూరులో ప్రారంభించింది. భారతదేశంలో కీలక నగరాల్లో 26 షోరూమ్‌లతో, ప్రీ-ఓన్డ్ లగ్జరీ కార్ల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఆడి మరింత విస్తరించాలని యోచిస్తోంది. ప్రత్యేక '100 డేస్ ఆఫ్ సెలబ్రేషన్' క్యాంపెయిన్‌తో భారతదేశంలో లక్ష కార్ల అమ్మకాలను సాధించేలా ప్రణాళికలను సిద్ధం చేస్తుంది. ప్రీమియం కస్టమర్లను ఆకట్టుకునే విధంగా ఆడి క్యూ8, ఆడి క్యూ7 కార్లతో లగ్జరీ ఎస్‌యూవీ మార్కెట్‌లో తమ బ్రాండ్ ప్రత్యేకతను తెలిపేలా చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆడి ప్రతినిధులు చెబుతున్నారు. ఆడి ఇండియాకు సంబంధించిన ప్రస్తుత ఉత్పత్తి లైనప్‌లో ఆడి ఎ4, ఆడి ఎ6, ఆడి క్యూ3, ఆడి క్యూ3 స్పోర్ట్‌బ్యాక్, ఆడి క్యూ5, ఆడి క్యూ7, ఆడి క్యూ8, ఆడి ఎస్5 స్పోర్ట్‌బ్యాక్, ఆడి ఆర్ఎస్ క్యూ8, ఆడి క్యూ8 ఇ-ట్రాన్, ఆడి క్యూ8 ఇ-ట్రాన్ స్పోర్ట్‌బ్యాక్, ఆడి ఇ-ట్రాన్ జీటీ, ఆడి ఆర్ఎస్ ఇ-ట్రాన్ జీటీ వంటి కార్లు ఉన్నాయి.

## ఆ ప్లేయర్లు మళ్లీ వస్తున్నారు.. ఛాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా జట్టు ఇదే!

ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ కి సమయం ముంచుకొస్తోంది. ఈ టోర్నమెంట్ లో భారత్ తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఫిబ్రవరి 19 నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా, మొత్తం ఎనిమిది జట్లు కప్ కోసం పోటీపడుతున్నాయి. భారత్ గ్రూప్‌లో న్యూజిలాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు ఉన్నాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత ఫిబ్రవరి 23న హైవోల్టేజ్ ఇండియా పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత మార్చి 2న న్యూజిలాండ్‌తో చివరి లీగ్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ టోర్నీలో భారత జట్టులో ఎవరెవరు ఉంటారన్న దానిపై పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కెప్టెన్ రోహిత్ శర్మనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే టీ20 ప్రపంచకప్ తర్వాత రోహిత్ శర్మ కెప్టెన్సీ ఖరారైంది. ఛాంపియన్స్ ట్రోఫీ, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌ను అతని నేతృత్వంలోనే ఆడనున్నట్లు ప్రకటించారు. కానీ టెస్టుల్లో వెనకబడిన భారత్ ఇప్పుడు క్వాలిఫై అవుతుందా లేదా అన్నది సందిగ్ధంలో పడింది. ఇదిలా ఉంటే ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ఎలా ఎంపిక చేస్తారనే దానిపై ఆరా తీస్తున్నారు.రోహిత్ శర్మ తో పాటు విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా జట్టులో ఉండటం దాదాపు ఖాయం. అయితే ఈ టోర్నీ కోసం ఒకరి పేరు బాగా వినిపిస్తోంది సాగుతోంది. అతనే శ్రేయాస్ అయ్యర్.. గత కొన్ని రోజులుగా ఈ ఆటగాడు టీమిండియాలో లేడు. భారత జట్టులో రీ ఎంట్రీ ఇచ్చేందుకు శ్రేయస్ దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. వచ్చిన అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకుంటూ భారీగా పరుగులు సాధిస్తున్నాడు. ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీలోనూ సెంచరీ తో మెరిశాడు. కాగ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా ఇంగ్లండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది. ఒకవేళ ఈ సిరీస్‌లో శ్రేయస్ ఎంపికైతే ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడుతాడనడంలో ఎలాంటి సందేహం లేదు.విజయ్ హజారే ట్రోఫీలో పుదుచ్చేరిపై శ్రేయాస్ అయ్యర్ 133 బంతుల్లో 137 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. ఇందులో 16



ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. స్పోర్ట్‌స్టాక్ నివేదిక ప్రకారం, %×జజ% ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం జట్టును ప్రకటించడానికి చివరి తేదీ జనవరి 12. అయితే బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఒకరోజు ముందుగా అంటే జనవరి 11న భారత జట్టును ప్రకటించే అవకాశం ఉంది. ఎనిమిదేళ్ల విరామం తర్వాత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరుగుతోంది. గత 2017 ఎడిషన్‌లో ఫైనల్‌లో భారత్‌పై పాకిస్తాన్ విజయం సాధించింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 04-01-25 (4).pmd 4 1/3/2025, 10:55 PM